# అల్లరి

ALLARI



## చెప్పుకోండి



- రాజు నల్లన. ప్రధాని పచ్చన.
  పాలు పుల్లన?

  **- తాటి చెట్టు**

- మొదట చప్పన. నడుమ పుల్లన.
  కొస కమ్మన?

  **- పాలు, పెరుగు, నెయ్యి**

- తోలు నలుపు.
  తింటే పులుపు?

  **- చింతపండు**

## పెద్దల మాట



మీ కల నిజం కావాలంటే..
ముందు మీరు ఉన్నతమైన
కలగనాలి. దాని కోసం
శ్రమించాలి.

**- ఏపీజే అబ్దుల్ కలాం.**

## జతచేయండి



**కింది బొమ్మలను వాటి సరైన నీడలతో జతచేయండి**

## పూరించండి



**బొమ్మల ఆధారంగా ఖాళీలను పూరించండి.**

O R O S T R E

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | | | | | |

## మీకు తెలుసా?

క్రికెట్‌లో ఒక్కో ఫీల్డింగ్ పొజిషన్‌కు ఒక్కో పేరు ఉంటుంది. స్లిప్, కవర్, మిడ్ వికెట్, లాంగ్ ఆన్/లాంగ్ ఆఫ్.. ఇలా! అయితే, బ్యాటర్‌కు అతిదగ్గరగా, ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా.. తీవ్రమైన దెబ్బ తగిలేలా ఫీల్డర్లు నిల్చోలేరు కదా!? ఒకప్పుడు అలా నిల్చున్నవారి తీరును క్రికెట్ పండితులు సిల్లీ (పిచ్చితనం)గా భావించారు. అందుకే, బ్యాటర్‌కు ఆఫ్‌సైడ్‌లో అతిదగ్గరగా ఫీల్డర్‌ను నిలిపే చోటుకు 'సిల్లీ పాయింట్'గా నామకరణం చేశారు.



## పద్యం - భావం

**సరివారిలోన నేర్పున**
**దిరిగెడు వారలకుగాక తెరవాటులలో**
**నరయుచు మెలగెడి వారికి**
**బరువేటికి గీడె యనుభవంబు కుమారా!**

**తాత్పర్యం :** తనతో సమానమైన వారితో నేర్పుగా నడుచుకోవాలి. అపుడే.. గౌరవం, కీర్తి లభిస్తుంది. అలాకాకుండా.. దుష్టులతోనూ, దొంగలతోనూ స్నేహం చేస్తే.. గౌరవం చెడిపోతుంది. కీడు జరుగుతుంది.

## బెంగాలీ కథ

# తెలివైనోడు

... ✍ పత్తిపాక మోహన్

**ఇదిగూడం** మన గోపాల్‌బార్ కతనెనుల్లా! క్రిష్ణ చంద్ర మారాజుకు తెలివైనోళ్లను కచేరీలకు విలుసుడు, ఇనా ములిచ్చుడంటె.. జరంత పాయిరం. ఒకపారి ఈళ్ల కచేరీలకు హసీరామ్ అనే ఇంకో ఇకమతులాయినె అచ్చిండు. ఆయినె అచ్చిన కాన్నుంచి.. కచేరీల అందర్ని మస్తుగ నవ్విచ్చి కుషీ జేయవట్టిండు. 'గోపాల్‌బార్ పనైపేయింది.. ఇగ ఈనెనే సూర్‌మార్‌ఖాన్!' అంట అనుకోవట్టిండ్లు అందరూ. గీ ముచ్చట గోపాల్‌కు గూడ ఎర్కయ్యింది. ఒకపారి ఉండవట్టలేక మారాజు గోపాల్‌తోని.. ''ఇగో గోపాలు! నిన్ను జూత్తుంటె రోజురోజుకు నీ తెలివి తక్కువ అయితున్నట్టు అనిపిస్తున్నది!'' అన్నడు. ''గట్లనే మారాజా! జల్దిన్నే మల్ల నేనేందో అందరికి జూపిత్త!'' అనుకుంట వోయిండు గోపాల్‌బార్. తెల్లారి ఎవలకు జెప్పకుంట హసీరామోళ్ల ఊరికి వోయిండు గోపాల్. ఇంట్ల హసీరామోళ్ల అవ్వ ఒక్కతే ఉన్నది. ఆమె గోపాల్‌ను కూనం వట్టింది. మంచిశెడ్డలు అర్సుకొని.. ''బువ్వాళ్ల అయ్యింది! బుక్కెడు సల్లవడు!'' అంట అడిగింది. దానికి గోపాల్.. ''కాదుకాదు.. నాకు మాలెస్క పనులున్నాయి. నేను వోత!'' అనుకుంట జల్దిన మర్లవట్టిండు. శానదూరం నడువాల్నని.. గోపాల్‌కు పలారాలు గట్టిచ్చింది అవ్వ. జల్ది జల్ది నడుసుకుంట హసీరామ్ తానకు వోయిండు గోపాల్. ఈనెను సూడంగనే.. ''యాడికెల్లి అత్తున్నవు? ఈపు మీద మాలెస్క ముల్లెలున్నాయి!'' అంట అడిగిండు హసీరామ్. దానికి గోపాల్.. ''మీ ఊర్లెకెల్లే అత్తున్న! అక్కడ మీ అవ్వ..'' అంట ఆగిపేయిండు. అనుడు ఆల్శంలేదు, అవ్వ అయిపేయిందనుకొని.. 'అవ్వా!' అంట ఏడ్సుకుంట, ఎన్కకు మర్లి సూడకుంట ఊరికి ఉరికిండు హసీరామ్. ముచ్చట దెల్శిన రాజు ముసిముసి నవ్వులు నవ్వి.. ''గోపాల్.. నువ్వు నువ్వే!'' అంట మెచ్చుకున్నడు.

